
కథ

# చచ్చిన పిల్లి చెప్పిన సాక్ష్యం



ప్రఫుల్లచంద్ర

ప్రముఖ పారిశ్రామికవేత్త భూపతిగారిని రాత్రి ఎవరో హత్య చేశారని ఫోన్ రాగా అక్కడకు బయలుదేరుతున్న సి.ఐ.నిరంజన్‌తో బాటు అతని చెల్లి లాయర్ నిరుపమ కూడా జీప్ ఎక్కింది.

బంగ్లా మెయిన్ గేటువద్ద జీప్ ఆగగానే కిందకు దూకి టకటకా లోనికి దూసుకుపోయాడు నిరంజన్. నిరుపమ మాత్రం బయటనే ఉండి పరిసరాలు పరిశీలిస్తూ కాంపౌండ్‌వాల్ చివరకు వెళ్లింది. అక్కడో చెత్తకుండీ. దానిలో చెత్తా చెదారంతో బాటు చచ్చినపిల్లి, పగిలిన గ్లాసు ముక్కలు.



# హీరోస్ట్రాటిజం (HEROSTRATISM)

ఆర్. ఈశ్వరరెడ్డి I.P.S.
(ఎస్పీ: ఇంటెలిజెన్స్)

పేరూ, ప్రచారంకోసం ఒక ముఖ్యమైన వ్యక్తిని చంపడం లేదా ఒక ముఖ్యమైన వస్తువును తగులబోట్టడం హీరోస్ట్రాటిజం అనిపించుకుంటుంది.

యూఫెసస్(Euphesus)కు చెందిన ఒక గ్రీకువ్యక్తి హీరోస్ట్రాటస్. చరిత్రలో తన పేరు చిరస్థాయిగా నిలచిపోవడంకోసం క్రీ.పూ. 356లో ఆర్టెమిస్ దేవాలయాన్ని తగులబెట్టాడు. అతని పేరుమీదుగా హీరోస్ట్రాటిజం అన్నపదం ఏర్పడింది. హీరోస్ట్రాటస్‌నే ఎరటోస్ట్రాటస్(eratostrasus) అనికూడా అంటారు. అతనుచేసిన ఈ ఘోరకృత్యాన్ని అసహ్యించుకుని యూఫెసస్ పౌరులు అతనిపేరు తలవడాన్నికూడా నిషేధిస్తూ చట్టం చేశారు. కాని, ఆవిధంగా చట్టం చేయడంద్వారా అతనిపేరును మరింత ప్రచారంలోకి తెచ్చి శాశ్వతం చేశారు.

లుఛీనీ(Luchini) అనే అరాచకవాది ఒకటవ ఎలిజబెత్ మహారాణిపై దాడి చేశాడు. వార్తాపత్రికలనుండి కత్తిరించిన భాగాలను సేకరించే ఈ లుఛీనీ తరువాత ఎవరైనా గొప్పవారిని చంపి పత్రికల కెక్కాలన్న తన తీవ్రవాంఛగురించి తెలియజేశాడు. దీన్ని హీరోస్ట్రాటిజంగా వర్ణించవచ్చు.

అమెరికాలోని అరిజోనా రాష్ట్రం మెసాకు చెందిన హైస్కూలు విద్యార్థి రాబర్ట్ బెంజమిన్ స్మిత్ 1966 నవంబరు 12వ తేదీన ఒక బ్యూటీ పార్లర్‌లో ప్రవేశించి అక్కడ ఉన్న అయిదుగురు స్త్రీలను, ఇద్దరు పిల్లలను భయపెట్టి నేలపై పడుకునేట్లు చేసి కాల్చి చంపివేశాడు. తరువాత పోలీసులకు లొంగిపోయిన స్మిత్ తను ఈ ఘోరహత్యలు చేయడానికి కారణం ప్రసిద్ధుడు కావాలన్న కోరికేనని చెప్పాడు.

ఆ కుండీకి దగ్గరగా కాంపౌండ్‌వాల్‌కి చిన్నగుమ్మం పనిమనుషుల కోసం. గుమ్మానికి తాళంవేసి వున్నా ఫర్వాలేదు! ఎవరైనా చెత్తకుండీ మీదుగా గోడ ఎక్కి లోనికి దూకడానికి వీలుగానే గోడ ఎత్తు వుంది!

నిరంజన్ శవం వున్న గదిని పరిశీలిస్తూ ఉండగా అంతవరకు తను సేకరించిన వివరాల్ని సబ్ ఇన్‌స్పెక్టర్ అతనికి చెప్పాడు.

ఆ బంగ్లాలో ఉండేది ముగ్గురే. భూపతి, అతని రెండో భార్య అపర్ణ; పనిమనిషి. ఔట్‌హౌస్‌లో దర్వాన్ కుటుంబం. భూపతికి ఇద్దరు కొడుకులు. ప్రకాష్, ప్రతాప్ ఆ ఊళ్లోనే వేర్వేరు బంగ్లాల్లో ఉంటున్నారు. యాభై ఏళ్ల భూపతి ఆరునెలల క్రితమే రెండోపెళ్లి చేసుకొని కుటుంబ సభ్యుల నిరసనకు గురి అయ్యాడు. అపర్ణ డబ్బుకోసమే ఆయన్ని వివాహం చేసుకొని, ఆ డబ్బు కోసమే హత్యచేసిందని అందరికీ అనుమానం.

శవం పడివున్న మంచం ప్రక్కనే ఉన్న టీపాయ్ మీద స్టీలు గ్లాసుంది. ఆ గ్లాసులోని పాలుతాగి భూపతి మరణించి వుండాలి. కింద ఒలికిన పాల జాడలున్నాయి. ఇనప్పెట్టె ఖాళీ. నగలు డబ్బు గల్లంతు.

సిబ్బంది ఫొటోలు తీయడం, వేలిముద్రలు తీయడం అయాక స్టీలుగ్లాసుని లాబ్‌కి, శవాన్ని పోస్ట్‌మార్టంకి పంపి గది సీల్ చేయించాడు నిరంజన్.

తర్వాత హాలులో కూర్చుని ఒక్కొక్కర్నీ రప్పించి ఇంటరాగేషన్ ప్రారంభించాడు. భూపతిగారి పెద్దబ్బాయి ప్రకాష్ సౌమ్యంగా, హుందాగా వున్నాడు. తను ఫ్యాక్టరీ వ్యవహారాలు, తమ్ముడు పంపిణీ వ్యవహారాలూ చూస్తాడట. తండ్రిది సలహాదారు పాత్ర మాత్రమే. నిన్న ఆయన ఆఫీసుకి వెళ్లలేదు. మిత్రుడు సుందరరామయ్య చనిపోతే వాళ్లింటికి పరామర్శకు వెళ్లి నేరుగా బంగ్లాకి వచ్చేశాడాయన. తండ్రి మళ్లీ పెళ్లి చేసుకోవడం ఎవరికీ యిష్టం లేదు. కొడుకులు తండ్రి బంగ్లాకు రావడం మానేశారు.

"ఇదిగో యిప్పుడిలా రావలసి వచ్చింది" అని కన్నీళ్లు పెట్టుకున్నాడు ప్రకాష్.

ప్రకాష్ వెళ్లాక రంగేళీరాజా లాగున్న తమ్ముడు ప్రతాప్ వచ్చాడు. సెంటు గుబాళింపు. బొమ్మల టీషర్టు. జీన్స్. తరుచు అమ్మాయిలవైపు ప్రసరించే దొంగచూపు.

పెళ్లికాక ముందే అపర్ణ గోపాల్‌ని ప్రేమించింది. అతగాడు దొంగచాటుగా ఈ బంగ్లా కొస్తూనే వున్నాడు. వాళ్లిద్దరూ కలిసే డాడీని చంపేశారు అన్నాడు ఖరాఖండీగా.

"గోపాల్ రాక సంగతి మీకెలా తెలుసు? చూశారా?"

"కమల చెప్పింది."

ప్రతాప్ వెళ్లాక వచ్చిన కమల పనిమనిషంటే ఎవరూ నమ్మరు. అంత స్టయిల్! ఆమెకు చిరంజీవి సినిమాలంటే ప్రాణం అట. నిన్న ఫస్ట్‌షో సినిమా చూసి బంధువుల యింట్లో పడుకొని తెల్లవారు ఝూమున బంగ్లాకొచ్చి చూస్తే అయ్యగారు చనిపోయి వున్నారు.

"వెంటనే ప్రతాప్‌కి ఫోన్ చేసాను. అపర్ణమ్మే ఈ పని చేసింది. అందుకే అయ్యగారు పోయారని ఆమెకు నేను చెప్పలేదు. మునలాడిని లేపేసి మనం లేచిపోదాం అని అపర్ణ బోయ్‌ఫ్రెండ్ గోపాల్ అనడం నేను చాలాసార్లు విన్నాను. పైగా గోపాల్ తండ్రి ఆయుర్వేదం డాక్టరు. ఆయన వద్ద బోలెడు రకాల విషాలు ఉంటాయి." కమల స్వరంలో నిజాయితీ ఉట్టి పడింది.

బంగ్లా బయట పరిశీలన ముగించి అన్నయ్య వద్దకొచ్చి అన్నీ వింటున్న నిరుపమ హటాత్తుగా అడిగింది. "ఆయన గదిలో చచ్చినపిల్లి కనిపించిందా?"

కమల కాసేపు ఆలోచించి చివరకు "లేదు" అంది.

తర్వాత అపర్ణవున్న గదిలోకి వెళ్లారు నిరంజన్, నిరుపమ.

ఆమె వయస్సు పాతిక వుండొచ్చు. ఉబ్బిన కళ్లు. రేగిన జుట్టు. దిగులు ముఖం.

సుందరరామయ్య గారింటి నుంచి వచ్చాక ఆయన దిగులుగా ఒంటరిగా బెడ్‌రూంలో కూర్చున్నారు. తనని వెళ్లిపొమ్మన్నారట. భోజనం చేయలేదు. రాత్రి తొమ్మిదికి ఆయన గదిలో పాలగ్లాసు వుంచి తను వచ్చేసిందట. అదే ఆఖరిచూపు. వంటా, వడ్డనా కమల పనే. కాని ఆమె సినిమాకు వెళ్లడం వల్ల తనే పాలు కాచి గదిలో వుంచిందట.

"కమల ఈ హత్య చేసి వుంటుందా?" నిరంజన్ అడిగాడు.

"అవకాశం ఉందిగాని ఆమెకా అవసరం లేదని నా ఉద్దేశం"చెప్పిందామె.

"నన్నడిగితే ఆ కమలే హత్య చేసిందంటాను" ఆవేశంగా అరుస్తూ లోనికి దూసుకొచ్చి రొప్పుతూ కుర్చీలో కూలబడ్డ ఆయన

కాంతారావు-అపర్ణ తండ్రి. రిటైర్ బడిపంతులు. కట్నం యివ్వలేక కూతురు పెళ్లిచేయలేని పరిస్థితిలో, అపర్ణను ఒక ఫంక్షన్‌లో చూసి మక్కువ పెంచుకున్న భూపతి కట్నం లేకుండా పెళ్లిచేసుకోడానికి సిద్ధపడగా ముందు వెనక ఆలోచించకుండా పెళ్లిచేసి ఇప్పుడు అల్లుడిగారి బంధువర్గం అపర్ణమీద హత్యానేరం మోపుతోంటే తల్లడిల్లిపోతున్న కన్నతండ్రి!

"కమల తెల్లవారుఝామున వచ్చానంటోందిగాని రాత్రే వచ్చి హత్యచేసి ఉండొచ్చుగా. బంధువులందరికీ ఫోన్‌చేసి రప్పించింది గాని నాకూ, అమ్మాయికీ చెప్పనేలేదు. ఇతరులనుంచి తెలుసుకొని నేనీ బంగ్లాకొచ్చేటప్పటికే అందరూ అమ్మాయిని నానా దుర్భాషలాడుతున్నారు. శవాన్ని కూడా చూపించలేదు మాకు!" రోదిస్తూ చెప్పాడు కాంతారావు.

తర్వాత ఫ్యామిలీ లాయర్ వచ్చి భూపతిగారు రాయించిన వీలునామా చదివి వినిపించాడు. అపర్ణకు కూడా భాగం యివ్వడంతో కొడుకులు రుసరుసలాడుతూ వెళ్లిపోయారు.

లాయరు భూపతి గురించి ఆసక్తికర విషయాలు చెప్పాడు నిరంజన్‌కి. భూపతికి సెక్స్ కోరికలు ఎక్కువే. భార్య బయటవుండే మూడు రోజుల్లో నాగాలేకుండా పరాయి స్త్రీలతో గడిపేవాడు. అలాగని రేపిస్టుకాడు. భారీగా కానుకలిచ్చి, ఒప్పుకున్న వాళ్లతోనే సుఖించేవాడు. భార్య చనిపోయాక ఇంటిలో నాలుగైదు నెలలకొక పనిమనిషి కనిపించేది! వాళ్లంతా కమల లాగా స్టయిల్‌గా ఉండే అందగత్తెలే! చివరకు పనిమనుషులతో విసిగిపోయి ఆరునెలల క్రితం పెళ్లి చేసుకున్నాడు. తండ్రి పోలికలే చిన్నకొడుకు ప్రతాప్‌కి వచ్చాయి!

ఇంటరాగేషన్ ముగించి నిరంజన్ జీప్ ఎక్కగా, నిరుపమ మళ్లీ చెత్తకుండీ వద్దకు వెళ్లింది. ఈసారి చచ్చినపిల్లి, పగిలిన గ్లాసు ముక్కలూ లేవు!

000

సి.ఐ.నిరంజన్‌కి పరమానందంగా వుంది. అతని సర్వీసులో అతి సులభంగా పరిష్కారం అయిన కేసు యిదే. పోలీసు పద్ధతులు ఉపయోగించి ఇంటరాగేషన్‌తో అదరగొడితే అపర్ణ నేరం అంగీకరించింది. ఇంక కేసు ఫైల్ చేయడమే.

"మరొక్కసారి ఆలోచించు. లేకపోతే కోర్టులో నీకు అవమానం తప్పదు. చచ్చినపిల్లి, పగిలిన గ్లాసుముక్కలు చెత్తకుండీ నుంచి మాయమవడం గురించి నువ్వు సంతృప్తికరంగా సమాధానం చెప్పలేదు" అంది నిరుపమ.

"చచ్చిన పిల్లిని పులి ఎత్తుకు పోయింది. గ్లాసుముక్కల్ని ఎలకలెత్తుకుపోయాయి".

"రేపు కోర్టు బోనులో నిలబడి ఇలాగే వెటకారంగా సమాధానం చెబితే మెజిస్ట్రేట్ చేత నువ్వు తిట్లు తినడం ఖాయం! అపర్ణ తరఫున నేను వాదించబోతున్నా" సీరియస్‌గా అంది నిరుపమ.

నిరంజన్ షాక్ అయి చెల్లి వైపు గంభీరంగా చూసి కుర్చీలో కూలబడ్డాడు.

"అన్నయ్యా! ఈ కేసులో నువ్వు ఓడిపోకూడదని నా తాపత్రయం. అన్నా చెల్లికాక వృత్తి నిపుణుల్లా మాట్లాడుకుందాం. అపర్ణని నువ్వు అనుమానించడానికి కారణాలు చెప్పు" అంది నిరుపమ తనూ కూర్చుంటూ.

"భర్త చనిపోయినందుకు అపర్ణలో పెద్దగా దుఃఖం కనిపించలేదు. ఆస్తిలో భాగం దక్కనివ్వం అని ప్రతాప్ అంటే నా హక్కు నేను సాధించుకుంటానని తెగేసి చెప్పింది. అందువల్ల ఆస్తికోసమే ఆమె వివాహం చేసుకుందని స్పష్టం. పెళ్లి అయిన తర్వాత కూడా గోపాల్ ఆమెని కలుస్తున్నాడు. వాళ్లు నవ్వుకుంటూ కబుర్లు చెప్పుకోవడం ముసలాడ్ని లేపేసి నిన్ను లేవదీసుకుపోతానని గోపాల్ అపర్ణతో అనడం కమల రెండు, మూడు సార్లు విన్నది. హత్య జరిగిన నాటి రాత్రి కూడా గోపాల్ వచ్చాడని అపర్ణ ఒప్పుకుంది. స్టౌమీద పాలు కాచుతున్నప్పుడు ఆమెతో బాటు గోపాల్ కూడా కిచెన్‌లోనే వున్నాడు. గోపాల్ తండ్రి ఆయుర్వేద వైద్యుడు. గోపాల్‌కి విషం అందుబాటులోనే వుంది. పైగా అపర్ణ నేరం అంగీకరించింది కూడా." ఓపికగా వివరించాడు నిరంజన్.

"అన్నయ్యా! నీ పరిశోధనంతా ఒకే వ్యక్తి చెప్పిన సాక్ష్యం మీద, ఆ వ్యక్తి యితరులకు చెప్పిన విషయాల మీదనే ఆధారపడింది. తెలివైన లాయర్ ఎవరైనా ఆ వ్యక్తిని తికమకపెట్టి తన సాక్ష్యం నమ్మదగింది కాదని నిరూపిస్తే చాలు నీకేసు ఫట్! అపర్ణ గాజు గ్లాసులో పాలు వుంచానని చెప్పింది. కాని అక్కడ నీకు కనిపించింది స్టీలు గ్లాసు. దానిలో మిగిలిన ఒకటి రెండు పాలచుక్కల్ని పరీక్షిస్తే ఆయుర్వేద విషం కంటే వందరెట్లు ప్రమాదకరమైన ఇంగ్లీషు విషం కలిసిన పాలు అని తేలింది. కింద ఒలికిన పాలచుక్కల్ని నువ్వు పరీక్షకు పంపలేదు. చచ్చిన పిల్లిని పరీక్షకు పంపలేదు. పగిలినగాజు ముక్కల్ని పంపలేదు. పంపితే వాటిలో వున్నది వేరే విషం అని తెలిసేది అని లాయర్ వాదిస్తే నీ సమాధానం ఏమిటి?"

దిగ్భ్రాంతిగా నోరు తెరిచి చూస్తూ ఉండిపోయాడు నిరంజన్!

000

అర్ధరాత్రి చిమ్మచీకటిలో భూపతిగారి బంగ్లా భూత్ బంగ్లాలాగా కనిపిస్తోంది. చెత్తకుండీ ప్రక్కనున్న చిన్న ద్వారం గుండా లోన ప్రవేశించి, బంగ్లాలోని ఒక గదిలోకి వెళ్లాడొక యువకుడు.

## తాతగారే నాకు ఎస్కార్ట్!

అందట బిగ్‌బీ అమితాభ్‌బచ్చన్ మనవరాలు నవ్యనవేలి. ఇంతకూ ఆవిడగారు వెళ్లిందెక్కడికంటా? మరో బాలీవుడ్‌హీరో షారూఖ్‌ఖాన్ కొడుకు ఆర్యన్ ఇచ్చిన బర్త్‌డే పార్టీకి. తనకు ఆహ్వానం అందగానే నవ్య, తాతగారే తనకు తోడుగా రావాలందిట ఆ పార్టీకి. మేనమామ అభిషేక్‌బచ్చన్ వస్తానన్నా తిరస్కరించిందట. ఇక ఆ పార్టీకి మనవరాలి కోరిక తీర్చటంకోసం వెళ్లకతప్పలేదు బిగ్‌బీ గారికి. కానీ చూసినవారంతా మనవరాలికంటే పిల్లలతో గడపడం వల్ల ఆయనే ఎక్కువగా ఎంజాయ్ చేశాడని అంటున్నారు. పిల్లలంతా ఆయన చుట్టూ చేరి నానాహంగామా చేశారట. మరి పిల్లల కంపెనీలో ఆనందించని వారెవరూ?

ఎస్.



అతనికోసమే నిరీక్షిస్తున్న ఒక యువతి వెంటనే అతనిని వాటేసుకుంది. ఇద్దరూ బ్రాందీ తాగుతూ బట్టలూడదీసుకొని వాత్సాయనుడికే సెక్స్ పాఠాలు నేర్పే రీతిలో విజృంభిస్తూ మధ్య మధ్య అలసట తీర్చుకోడానికి ఆగినప్పుడు లొడలొడ వాగుతున్నారు.

అయితే ఆగది కిటికీలకు కళ్లున్నాయి! గోడలకు చెవులున్నాయి!

హత్యగురించి కొన్ని విషయాలు ఆ తాగుడు నోళ్ల లోంచి ముత్యాల్లాగ జారిపడగా ఠక్కున లైట్లు వెలగడం, సి.ఐ.నిరంజన్ "యు ఆర్ అండర్ అరెస్ట్" అని అరవడం ఒకేసారి జరిగాయి.

000

అపర్ణ ఏర్పాటు చేసిన విందులో అందరూ సందడిగా కబుర్లు చెప్పుకుంటున్నారు.

ఆ రాత్రి కిచెన్‌లో అపర్ణ చూడకుండా పాలలో విషం కలిపినట్టు గోపాల్ ఒప్పుకున్నాడు.

"ఆ విషయం గ్రహించిన అపర్ణ అతన్ని రక్షించడానికి నేరం తనే మీద వేసుకుందిగాని మధ్యలో పిల్లి చచ్చిపోయింది పాపం!" అంది నిరుపమ నవ్వేస్తూ.

"అబ్బా! పిల్లి! పిల్లి!... ఆ గుట్టు విప్పుదూ" బ్రతిమాలాడు నిరంజన్.

భూపతి ఏం తిన్నా, తాగినా పిల్లికింత పడేయ్యడం అలవాటు. హత్యనాటి రాత్రి స్నేహితుని మరణంతో మనసు వికలం అయి భూపతి ఏమీ తినకుండా, తాగకుండా పడుకున్నాడు. పిల్లి సాహసించి టీపాయ్ మీదకు దూకి కొంచెం పాలు తాగి గ్లాసు పడగొట్టి చచ్చిపోయింది. భూపతి ఆ పాలు తాగనే లేదు!"

"కమల మీద నీ కెందుకు అనుమానం కలిగిందసలు?" అడిగాడు నిరంజన్.

"ప్రతాప్‌కి ఫోన్ చేసాను అంది కమల. అప్పుడే నా కనుమానం కలిగింది. ఏ పనిమనిషీ యజమానిని పేరుపెట్టి పిలవదు. ఆమె చీరలూ, మాటలూ, చేష్టలూ, పనిమనిషి కన్నా పెద్ద హోదానే సూచిస్తున్నాయి. భూపతి, ప్రతాప్ ఇద్దరికీ సెక్స్ యావ ఎక్కువే. ఇద్దరి కళ్లూ కమల మీదనే. అందువల్ల సమస్యలు రావడం సహజమే. కమల రెండు అబద్ధాలు చెప్పి, ఒక పొరపాటు చేసి తన గుట్టు రట్టు చేసుకుంది. ఎలిబీ కోసం చిరంజీవి సినిమా కెళ్లానని చెప్పింది గాని ఆరోజు థియెటర్‌లో ప్రొజెక్టర్ రిపేరు వల్ల చిరంజీవి సినిమా ఆడలేదు. భూపతిగారి గదిలో చచ్చిపడి ఉన్న పిల్లిని చూసినా, లేదని అబద్ధం చెప్పింది. చూశానని చెబితే అపర్ణ వుంచిన పాలను భూపతి తాగలేదని ఒప్పుకున్నట్లే... పిల్లి గురించి నేను అడగ్గానే తడబడింది. తర్వాత చెత్తకుండీలోంచి దాన్ని తొలగించి మరో పొరపాటు చేసింది. ఆమె చెత్తకుండీలోంచి దాన్ని తొలగించి మరో పొరపాటు చేసింది. ఆమె చెత్తకుండీ వైపు వెళ్లడం నేను కిటికీలోంచి చూశాను. సినిమాకని వెళ్లిన కమల అసలు సినిమాకెళ్లలేదు. ప్రతాప్‌తో గడిపింది. రాత్రి గోడదూకి దర్వాన్ కంటపడకుండా బంగ్లాలో తన గదిలో దాక్కుని తగిన సమయం చూసి భూపతిగారి గదిలోకి వెళ్లివుంటుంది. చచ్చిన పిల్లిని చూడగానే అపర్ణ, గోపాల్‌లు హత్యా ప్రయత్నం చేశారని గ్రహించింది. తనే హత్యచేసి ఆ నేరం అపర్ణ మీదకు నెట్టి వేయడానికి తగిన సువర్ణావకాశం లభించిందామెకు. భూపతిగార్ని చంపాలన్న ఆలోచన ఆమెకు చాలాకాలంనుంచి వుండి వుండాలి. అందుకే విషం సేకరించి తగిన అవకాశం కోసం ఎదురుచూస్తోంది. ఆమె మోటివ్ ఏమిటో ఇందులో ప్రతాప్ హస్తం కూడా వుందోలేదో ఇన్‌స్పెక్టర్‌గారే పరిశోధించి చెప్పాలి! సువర్ణావకాశం లభించగానే కమల కిచెన్‌లో మిగిలిన పాలు తెచ్చి విషం కలిపి ఒంటరిగా పడుకున్న భూపతిని లేపింది. హొయలు కురిపిస్తూ ఆయనతో పాలు తాగించింది. నిత్య సెక్స్ పీడితుడు భూపతి మైమరిచి పాలు త్రాగి మృత్యువు కొనితెచ్చుకున్నాడు.

ఒక నిమిషం భారంగా నిశ్శబ్దంగా దొర్లిన తర్వాత

"ఏమయ్యా గోపాల్! ముసిలాడిని లేవగొట్టేసి అపర్ణను లేవదీసుకుపోతా అనే వాడివి. ఇప్పుడు లైన్‌క్లియర్. ధైర్యంగా పెళ్లి చేసుకోవచ్చు" అన్నాడు నిరంజన్.

ఆ మాటలకు నొచ్చుకున్నట్టుంది అపర్ణ. "ప్లీజ్ ఇన్స్పెక్టర్! అప్పుడూ నిజమే చెప్పాను. ఇప్పుడూ నిజమే చెబుతున్నా. అది లైట్ హార్టెడ్ జోక్ తప్ప నిజం కాదు. కనీసం నేనలా భావించాను" అంది.

"అవును! నిజమే! అలా ఒక్కోసారి జరుగుతూ ఉంటాయి. నేను కాలేజీలో చదివే రోజుల్లో పాఠాలతో విసిగిపోయిఒ సేవ్, నిన్ను చంపేస్తా. ఇంచక్కా కాలేజీకి సెలవు యిస్తారు అని ఫ్రెండ్స్‌తో జోక్ చేసేదాన్ని. ఫ్రెండ్ నిజంగా చనిపోయి కాలేజీకి సెలవు యిచ్చిన రోజున నేను చాలా బాధపడ్డాను" అంది నిరుపమ.

అపర్ణ గంభీరంగా మారిపోయింది. ఆమె కనుకొనల్లో నీళ్లు నిలిచాయి.

"నాకు భూపతిగారంటే ప్రేమ లేదు. అయినా ఆయన నాపతి. అందుకే సగటు భారతనారిలా రాజీపడ్డాను. వివాహేతర బంధాలు పెంచుకుని ఆయనకు ద్రోహం చేయాలని నేనెప్పుడూ అనుకోలేదు. గోపాల్ యింతకు తెగిస్తాడనీ అనుకోలేదు. లైన్‌క్లియర్ అయినా సరే నే నిప్పుడు క్లియర్‌గా చెబుతున్నా భర్తని హత్యచేయడానికి ప్రయత్నించిన వాడిని ఏ భారతస్త్రీ వివాహం చేసుకోలేదు!"

గోపాల్ గబగబా భోజనం ముగించి తలవంచుకుని వెళ్లిపోయాడు.

●

## 'పద్మశ్రీ' రెహమాన్!

ఏ.ఆర్.రెహమాన్ అంటే తెలియనివారు లేరు నేటి జనంలో. అంత పేరు తెచ్చింది అతని సంగీతం. ఇటీవల హైదరాబాదులో జరిగిన ఓ సభలో రెహమాన్‌కు మన ముఖ్యమంత్రి చంద్రబాబుగారితో కలిసి కూర్చునే ఛాన్సు వచ్చింది. చాలామంది రెహమాన్‌ను పొగడ్తల్లో ముంచేశారు. కానీ ముఖ్యమంత్రిగారి ఉపన్యాసంలో ఓ ప్రత్యేకత వుంది. అదేమిటంటే, రెహమాన్‌ను ఆయన 'పద్మశ్రీ రెహమాన్'గా సంబోధించారు. దానికి స్పందిస్తూ రెహమాన్, "నాకా అవార్డు అందుకున్నప్పటికంటే సంతోషంగా అనిపించింది, ఆయన నన్నలా సంబోధిస్తుంటే. ప్రతివారినీ గుర్తుంచుకుని ఎలా ప్రసంగించారో ఆయన!" అని ఎంతో ఉద్వేగంగా చెప్పారు రెహమాన్. మరో విషయం చెప్పుకోవాలిక్కడ. మన సంగీతదర్శకులు ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, కోటిగార్ల దగ్గర శిష్యరికం చేశారట. ఇవాళ వాళ్లిద్దరికీ అందనంత దూరంగా వున్నారు. కోటిగారు "రెహమాన్ నా దగ్గర శిష్యరికం చేశారని నేనే గర్వంగా చెప్పుకుంటుంటాను" అంటుంటారు సందర్భం లభించినప్పుడల్లా.

ఎన్.

